# పెన్ పవర్


## తెలంగాణ రౌండప్

శనివారం | 22 నవంబర్ 2025 | పేజీలు 8




అక్టోబర్ 10న కూల్చేసిన 5 బేస్మంట్ లలో, ఇదొకటి.. ఫైల్‌ఫోటో..

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో "నాగరాజు" అక్రమ నిర్మాణానికి "స్పెషల్ ప్రొటెక్షన్"..?
- గతనెల అక్టోబర్ 11న 5 అక్రమ కట్టడాలపై దుండిగల్ రెవెన్యూ కూల్చివేతలు..
- మరుసటిరోజే "నాగరాజు"కి సంబంధించి కూల్చిన బేస్మంట్ మళ్ళీ పూర్తి..
- అధికారులు పట్టించుకోక పోవడంతో, వారం రోజుల్లో నిర్మాణం పూర్తి చేసిన నాగరాజు..
- ఎలాగో రెవెన్యూ పట్టించుకోవడం లేదని ఇదే అదనుగా మరో అక్రమ నిర్మాణానికి శ్రీకారం..
- 40 ఫీట్ల రోడ్డులో ఖాళీ జాగలో పాతపట్టా ఉందని ప్రీకాస్ట్ ఫెన్సింగ్‌తో, రేకుల షెడ్డు..



కూల్చేసిన ఆ బేస్మంట్ మరుసటి రోజు ఇలా మళ్ళి నిర్మించిన.. ఫైల్‌ఫోటో..

# ఆ అక్రమ కట్టడానికి..! అంత ప్రాధాన్యత ఎందుకో..?

### బేస్మెట్ దశలో కూల్చేసిన రెవెన్యూ..! నిర్మాణమే పూర్తయినా, చర్యల్లేవు..!

దుండిగల్ గండిమైసమ్మ మండలంలో ప్రభుత్వాలు మారినా..! కబ్జాలు మాత్రం కామన్‌గా మారాయి.. రెవెన్యూ అధికారులు విధుల్లో ఎవరున్నా, నేతలు సిఫార్సులు చేయడం సర్వ సాధారణంగా మారింది.. ఇక్కడ హాస్యాస్పద విషయం ఏమిటంటే..! అధికారులకు బాధ్యత లేనట్టు వ్యవహరించడమే..! ప్రశ్నించిన వారిని, పత్రికల్లో వార్తలు రాసిన వాళ్లని, సాకుగా చూపిస్తూ,"వాల్లు ఫిర్యాదు చేస్తేనే, తాము చర్యలకు దిగామని చెప్పడం విశేషం" దీంతో అక్రమార్కులకు మరింత స్వేచ్ఛను కల్పిస్తున్నారని స్పష్టమవుతుంది.. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలకు అండగ, ఓ కాంగ్రెస్ నేత పేదల పట్టాలుగా ప్రస్తావించారు బాగానే ఉంది.. కానీ నిర్మాణాలు చేపట్టేది నిజమైన లబ్ధిదారులా..? లేక కొనుగోలు చేసిన వ్యక్తులా..? అనే స్పష్టతను కూడా తెలియజేస్తే బాగుండేది..! పేదల మాటున అక్రమ కట్టడాల దందా ముఠాను ప్రోత్సహించే విధంగా, కాంగ్రెస్ నేత సహకారం ఉందంటూ సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 21:

-2లో





అధికారుల చర్యలు లేకపోవడంతో కూల్చేసిన బేస్మంట్‌పై ఇలా నిర్మాణ పనులు..ఫైల్‌ఫోటో..





అక్టోబర్ 28న ఇలా మొక్కుబడి చర్యలు.. ఫైల్‌ఫోటో..


# కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.. సమీక్షా సమావేశం..

- స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా..! సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి..
- పెండింగ్ కేసులపై డిఎస్పి, సిఐ, ఎస్ఐల ద్వారా ఫైల్స్‌ను పరిశీలించిన ఎస్పీ..
- ప్రతి కేసులో పారదర్శకతతో దర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి..
- దీర్ఘకాలిక పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేకంగా "ప్లాన్ ఆఫ్ యాక్షన్" ఉండాలి..!
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి..
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- నిత్యం గ్రామాలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించాలి..
- సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన.. కామారెడ్డి జిల్లా ఎస్పీ..

-3 లో



# పోలీసుల అదుపులో మోస్ట్ వాంటెడ్ ఉప్పల సతీష్..



హైదరాబాద్ పెన్ పవర్:మోస్ట్ వాంటెడ్ ఉప్పల సతీష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెల నుంచి పరారీలో ఉన్న సతీష్ ను ముంబైలో అరెస్ట్ చేశారు పోలీసులు. రూ.23 కోట్ల మోసం కేసులో సతీష్ ప్రధాన నిందితుడు, ఈ కేసులో అతను కేంద్ర మాజీ మంత్రి కుమారుడు కూడా అయిన సీనియర్ డాక్టర్‌తో సహా అనేక మంది పెట్టుబడిదారులను మోసం చేశాడు. ఎంతో చాకచక్యంగా అక్టోబర్ లో సతీష్ ను పట్టుకున్నారు

-5 లో

# ఆ అక్రమ కట్టడానికి..! అంత ప్రాధాన్యత ఎందుకో..?




అక్టోబర్ 11న కూల్చేసిన అక్రమ నిర్మాణాల వార్తా కథనం..




కూల్చేసిన తర్వాత మళ్ళీ నిర్మిస్తున్నారని వార్త..






నాగరాజుకు అండగా ఉన్న వ్యక్తికి చెందిన, కొత్త నిర్మాణం ఇది..



40 ఫీట్ల రోడ్డులో ఖాళీ స్థలం ఆక్రమణకు, ఇలా ఒక షెడ్డు..

**బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో కాలం చెల్లిన ప్రభుత్వ పట్టాలతో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిచర్యలు తీసుకుంటామని దుండిగల్ గండిమైసమ్మ మండలం తహాశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.. ప్రధానంగా పట్టాల నిబంధనలను తహాశీల్దార్ ప్రస్తావించారు. ప్రభుత్వ పట్టాల లబ్ధిదారులు నిర్ణీత సమయంలో నిర్మించుకోవాలని.. (2).. ప్రభుత్వం జారీచేసిన పట్టాలతో క్రయవిక్రయాలు చేయకూడదని నిబంధనలు ఉన్నాయని. (3)..ఎవరైన నిజమైన లబ్ధిదారులు ఉంటే పర్మిషన్ వెరిఫై చేస్తామని.. నూతన నిర్మాణాలు ఉంటే కూల్చేస్తాని దుండిగల్ గండిమైసమ్మ తహాశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు.. అదేవిధంగా సంబంధిత అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు..**

**బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో "2007-2008"లో నిరుపేదలకు జారీచేసిన ప్రభుత్వ పట్టాలు, కొందరికి రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారాయి.. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు,ఆక్రమించుకోవడానికి, ఏదోఒక నిర్మాణం చేపడుతున్నారు.. దుండిగల్ రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి, సంబంధిత అక్రమ కట్టడాలపై తక్షణ చర్యలు చేపట్టాలని, సదరు ఖాళీస్థలాలను, స్వాధీన పరచుకుని, ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని పలువురు కోరుతున్నారు.. క్రయవిక్రయాలతో వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు..**

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాల వ్యవహారంలో..! ఒకవైపు ఫిర్యాదుల ఒత్తిడి..!మరోవైపు పత్రికల్లో వార్తా కథనాలు..!మొత్తానికి అక్టోబర్ 11న రెవెన్యూ కూల్చేసిన, ఐదు బేస్మెంట్‌ల వ్యవహారంలో..! ఒకదానికి మాత్రం అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.. దుండిగల్ ఆర్ఐ ఆధ్వర్యంలోనే బేస్మెంట్ దశలోనే కూల్చేసినప్పటికీ..! ఐదింటిలో ఒకటి మరుసటి రోజే మళ్ళీ బేస్మెంట్ నిర్మాణం పూర్తిచేసినా, చర్యలు తీసుకోకుండా సైలెంట్‌గా ఉండటం అనుమానాలకు తావిస్తోంది.. అదే బేస్మెంట్‌పై వారంతిరిగే లోపు చకచకా గదుల నిర్మాణం కూడా ముగిసింది.. చివరికి అక్టోబర్ 28న ఫిర్యాదుల పోరు పడలేక, పూర్తి వేసిన నాగరాజు నిర్మాణాన్ని మొక్కుబడి చర్యలతో మమా అనిపించారు.. ఇది జరిగి దాదాపు నాలుగు వారాలు కావస్తున్నా, దుండిగల్ రెవెన్యూ అధికారులు నేటికీ శాశ్వత చర్యలు తీసుకోకపోవడం ఒక వంతైతే..! వివరణ అడిగితే, ఆర్ఐ రవికుమార్, దాటవేసే ధోరణితో తహాశీల్దార్‌ను అడగమని చెప్పడం విడ్డూరం.. దీనివెనుక ఓ కాంగ్రెస్ నేత సిఫార్సులు ఉన్నట్టు సమాచారం కూడా ఉంది.. నిజమో కాదో తెలియదు కానీ..!బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణం ఏదైన, దానికి ఆ కాంగ్రెస్ నేత సిఫార్సులేనని వినిపిస్తుంది.. ఇదే అదనుగా ఈ అక్రమ కట్టడాల దందా కోసం ఓముఠా తయారైందని కూడా విమర్శలు వస్తున్నాయి.. కాలం చెల్లిన 18 ఏళ్ళ క్రితం నాటి, ప్రభుత్వ పట్టాల మాటున ఖాళీ స్థలాలు కబ్జా చేస్తున్నారు..! నోటరీలతో చేతులు మారితే, ప్రభుత్వ పట్టా రద్దు అవుతుందని, ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని, చట్టం తెలిసిన రెవెన్యూ అధికారులు, చర్యలకు కాలయాపన చేయడం వెనుక సహకారమే కనిపిస్తుందని, సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. గతనెల (2025 అక్టోబర్) 11న, స్వయంగా దుండిగల్ ఆర్ఐ రవికుమార్, రెవెన్యూ సిబ్బందితో కలిసి, జేసిబి సహాయంతో 5 బేస్మెంట్ నిర్మాణాలు, ఒక స్లాబు నిర్మాణం కూల్చేశారు.. ఐదింటిలో ఒక్కటే ఈ నాగరాజు అక్రమ నిర్మాణం.. కూల్చింది బేస్మెంట్ దశలోనే..! అయినప్పటికీ మళ్ళీ పూర్తి చేసినప్పటికీ ఈ నిర్మాణం ఎందుకు వదిలేస్తున్నారో తెలియదు కానీ..! సంబంధిత ఆర్ఐని ప్రశ్నిస్తే మాత్రం, తహాశీల్దార్ సార్‌ను అడగమని, సమాధానం చెప్పడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..!



60 గజాల స్థలంలో పాతింటిపై రెండు అంతస్తులు..



యం.రాజేష్ చంద్ర ఐపీఎస్.. కామారెడ్డి జిల్లా ఎస్పీ..



# కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర...

# సమీక్షా సమావేశం

## స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా..! సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి..

- పెండింగ్ కేసులపై డిఎస్పి, సిఐ, ఎస్ఐల ద్వారా ఫైల్స్‌ను పరిశీలించిన ఎస్పీ..
- ప్రతి కేసులో పారదర్శకతతో దర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి..
- దీర్ఘకాలిక పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేకంగా “ప్లాన్ ఆఫ్ యాక్షన్” ఉండాలి..!
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి..
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- నిత్యం గ్రామాలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించాలి..
- సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేసిన.. కామారెడ్డి జిల్లా ఎస్పీ..

**కామారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 21:** నేరాల నియంత్రణలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో నెలనెలా నిర్వహించే సాధారణ సమీక్షతో పాటు..! రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు డిసెంబర్ 11 లోపు, నోటిఫికేషన్ జారీచేసే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపిన ప్రకారం.. ముందస్తు సమీక్షలో భాగంగా, కామారెడ్డి జిల్లా యం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులతో, ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.. పెండింగ్‌ల ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో “ఎస్ఓపి” (తీవ్రనేరాల దర్యాప్తు చేస్తున్నప్పుడు, పోలీసు శాఖ నిర్ణయించిన విధివిధానాలకు అనుగుణంగా, వేగంగా దర్యాప్తు చేసేవి) ప్రకారం దర్యాప్తు వేగవంతం చేయాలని, తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు.. అదేవిధంగా ప్రతి కేసులో పారదర్శక దర్యాప్తుతో పాటు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కేసులను ఛేదించేందుకు.. ప్రత్యేకంగా “ప్లాన్ ఆఫ్ యాక్షన్” రూపొందించుకోవాలని సమీక్షా సమావేశంలో కామారెడ్డి ఎస్పీ అదికారులకు సూచించారు..

కామారెడ్డి జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ యంత్రాంగం..



### గ్రామాలపై అవగాహన..! గ్రామస్తులతో సత్సంబంధాలు..!

సమీక్షా సమావేశంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ మాట్లాడుతూ, ఎస్‌హెచ్‌ఓలు తమ తమ ఏరియాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆ ప్రాంతాలలోని సమస్యలను తెలుసుకోవాలని చెప్పారు.. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు సమాచారం సేకరణకై, చిన్న ఘటనకైనా వెంటనే సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో సంబంధాలు ఏర్పరచుకునే విధంగా, సిబ్బందికి తరచూ తెలియజేయాలని ఎస్పీ సూచించారు..

### పెట్రోలింగ్ సిబ్బందికి కీలక సూచనలు..

రౌడీ షీటర్‌లు, అనుమానితుల కదలకలపై మరింత నిఘాపెంచాలని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది “పాపిలోన్ డివైస్” (అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను అక్కడికక్కడే స్కాన్ చేసి, వారు క్రిమినల్ రికార్డులో ఉన్నవారా లేదో, అక్కడికక్కడే చెక్ చేయడానికి ఉపయోగించే “మొబైల్ డివైస్” లను వినియోగిస్తూ..! అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు.. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు..

### సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా..!

శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదని కామారెడ్డి జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ సూచించారు.. రాష్ట్ర డీజీపీ గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు, గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారని ఎస్పీ తెలిపారు..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎన్నికల నిర్వహణే లక్ష్యమని సూచించారు.. ప్రతి పోలీస్ అధికారి గ్రామాల పరిస్థితులను ముందస్తుగా అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.. సోషల్ మీడియాలో అసాంఘిక ప్రచారంపై పటిష్ట నిఘా ఉంచాలని.. చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు.. పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ తెలిపారు.. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.నరసింహారెడ్డి, ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెకర్ మధుసుధన్, డిసిఆర్బి ఇన్‌స్పెకర్ మురళి, పిసిఆర్ ఇన్‌స్పెకర్ నరేష్, సిసియస్ ఇన్‌స్పెకర్ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

- దుండిగల్ మండలంలో ఆక్రమిత ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి..
- మల్లంపేట్ సర్వే 170/1 ప్రభుత్వ భూమిని విక్రయించే కబ్జాదారునిపై కేసు పెట్టండి..
- 18 ఎకరాల్లో అక్రమంగా ప్లాట్లు,నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు రద్దు చేయాలి..
- బాచుపల్లి సరిహద్దుకు ఆనుకుని ఉన్న 22 ఎకరాల్లో అక్రమ నిర్మాణాలు..
- బౌరంపేట్ సర్వే నెం.166/23లో 3.05 ఎకరాలు. అక్రమ రిజిస్ట్రేషన్..
- మున్సిపల్ పర్మిషన్ లేకుండానే గెస్ట్‌హౌస్ నిర్మాణం.. రెవెన్యూ అలసత్వం..


దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి, ఆకుల సతీష్ ఫిర్యాదు..

# ప్రభుత్వ భూములు కాపాడండి..!
# దుండిగల్ తహశీల్దార్‌కు ఫిర్యాదు

## భూకబ్జాలపై చర్యలు.. అక్రమ రిజిస్ట్రేషన్ లపై విచారణకు ఆకుల సతీష్ డిమాండ్..!

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 21:** దుండిగల్ మండల పరిధి మల్లంపేట్‌లో, సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమిలో రెండు ప్రాంతాల్లో ఆక్రమణకు గురై, అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు క్రయవిక్రయాలు చేస్తున్న కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని..! బాచుపల్లి మండలం సరిహద్దు వైపు సుమారు 22 ఎకరాలు ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలు కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్..! బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తండ్రి పేరుపై బౌరంపేట్ సర్వే నెం. 166/23లో గెస్ట్‌హౌస్ నిర్మాణంలో అదనంగా, ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వోకి ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు..అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 170 మల్లంపేట్‌లో గత ఎమ్మార్వో మతిన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఓవ్యక్తి దాదాపూ 18 ఎకరాలు ఆక్రమించుకొని ప్లాట్లుగా చేసి ప్రజలకు అమ్మడమే కాకుండా, అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్స్ మంజూరు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. అంతే కాకుండా ఇదే సర్వే నెంబర్లు (170/1) బాచుపల్లి మండల సరిహద్దులో 22 ఎకరాలు ఆక్రమించి, చేపట్టిన అక్రమ కట్టడాలను కూల్చివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని సతీష్ కోరాడు..

### నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌లు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట సర్వే నెంబర్ 166/23లో 3.05 ఎకరాల ఎక్స్ సర్వీస్ మెన్ భూమిని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తన తండ్రి పేరుమీద నిబంధనలకు విరుద్ధంగా (10574/2014) రిజిస్ట్రేషన్ చేసుకోవడం..! జీవో నెంబర్ 307/2013 నిబంధనలకు విరుద్ధంగా, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీకి అనుకూలంగా వ్యవహరించి, 2023లో ఎన్‌ఓసికి దరఖాస్తు చేసుకోగా..! కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్‌ఓసి మంజూరు చేయడంపై విచారణ చేపట్టాలని ఆకుల సతీష్ కోరారు..మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా గెస్ట్‌హౌస్ నిర్మాణం.. గెస్ట్‌హౌస్‌లో మూడు ఎకరాలతో పాటు, అదనంగా ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణపై తక్షణమే సర్వే నిర్వహించి, సంబంధిత ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో మోస్ట్ వాంటెడ్ ఉప్పల సతీష్..

- మొదటి పేజి తరువాయి

టాస్క్ ఫోర్స్ పోలీసులు. అయితే రెండు కోట్లు తీసుకుని టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ సతీష్‌ను తప్పించినట్టు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ను సస్పెండ్ చేశారు అధికారులు. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్న ఉప్పల సతీష్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. ఇవాళ ముంబైలో సతీష్ ను పట్టుకున్న పోలీసులు హైదరాబాద్ కు తీసుకురానున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియపై కలెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ కె. హేమావతి పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బందిరి తగు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు జిల్లాలో గల 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డులలో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కొరకు 2011 సెన్సెస్ మరియు బీసీ రిజర్వేషన్ల కొరకు %ూజుజుజుూజ% 2024 ప్రకారం మొత్తం 50% ఉంచకుండా రిజర్వేషన్ ప్రక్రియ ఆయా డివిజన్ల ఆర్డీవోల నేతృత్వంలో చేపట్టాలని అన్నారు. గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్ %ూజుజుజుూజ% ప్రకారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ విజయ్ కుమార్, సిద్దిపేట గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## యరపతినేని నిఖిల్ ఆధ్వర్యంలో దైద అమరలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ పెన్ పవర్:**గురజాల నియోజకవర్గం, గురజాల మండలంలోని దైద బిలం శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానం నందు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యరపతినేని నిఖిల్ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ఆయన శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వామి మాలధారణ కావించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చనిపోయిన వారి స్థానాల్లో వారసులకు అవకాశం ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ గ్రీవెన్స్ నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగం ఆప్కాస్ నందు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని గ్రీవెన్స్ లో ఉన్న అడిషనల్ కమిషనర్ ఓబులేసు గారిని త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అయినదని కూడా మాల్యాద్రి తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సౌకర్యాన్ని కార్మికులకు అందకుండా చేయడమైనది. కనుక వెంటనే తగు చర్యలు తీసుకొని నగరపాలక సంస్థ గుంటూరు నందు చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అలాగే పక్కనున్న విజయవాడ నందు ఈ నెలలోనే చనిపోయిన వారి పిల్లలకు అవకాశం కల్పిస్తూ ఉద్యోగం ఇవ్వడమైనదని కనుక గుంటూరు నగరంలో గతంలో లాగా చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా ఆరుగురికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారిపై తెల్లకూరు మండలం దొడ్లవారి మిట్ట వద్ద శుక్రవారం తెల్లవారుజామున మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తాపడ్డ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు విజయవాడ నుండి బెంగళూరుకు 21 మంది ప్రయాణికులతో వెళ్తున్న మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు దొడ్ల వారి మెట్ట వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. సమాచారం తెలుసుకున్న పెళ్లకూరు ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు ప్రమాదంలో గాయపడ్డ ప్రయాణికులు అంబేద్కర్ కోనసీమ జిల్లామల్కిపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు అంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పల్లకూరు ఎస్సై నాగరాజు తెలియజేశారు.






# గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీకిలో భాగంగా స్టేషన్ పరిసరాలను , వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది, అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరాల నియంత్రణ పై చైతన్య పరచాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.

ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఎస్ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

# నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుంది

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒక పార్టీలో కొనసాగుతూ, ముఖ్యమంత్రిని కలవకపోతే నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసమే తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కృష్ణమోహన్ రెడ్డి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో సభాపతి ఆయనకు నోటీసులు జారీ చేయగా, ఆయన వివరణ ఇచ్చారు. పార్టీ మారిన అంశంపై తాను స్వయంగా రెండుసార్లు విచారణకు హాజరయ్యానని ఆయన వెల్లడించారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగాలంటే ముఖ్యమం త్రిని కలవడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిని కలవలేదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయింపు అనేది పూర్తిగా సభాపతి విచక్షణపై ఆధారపడి ఉంటుందని, తీర్పు తనకు అనుకూలంగానే ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకు సాగే పార్టీతోనే తన భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, అదే విధంగా గద్వాల ఓటర్లు కూడా అభివృద్ధిని కోరుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# 18 మంది స్కూల్ పిల్లలను ఎక్కించుకున్న ఆటోపై కేసు నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:** పిల్లల ప్రాణాలకే ప్రథమ ప్రాధాన్యత చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది!సురక్షిత ప్రయాణం ం ప్రతి బిడ్డ హక్కుబీ దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.

రూరల్ ఎస్సై, ట్రాఫిక్ ఎస్సై సంయుక్త తనిఖీల్లో ఉల్లంఘన పట్టుబాటు.వాహనాన్ని ఆర్టీవోకి అప్పగించి చట్టపరమైన చర్య.గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి రూరల్ పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఓ ఆటోలో సామర్థ్యానికి మించి 18 మంది రాక్ వుడ్ స్కూల్ పిల్లలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న ఆటోను రూరల్ ఎస్సై మరియు ట్రాఫిక్ ఎస్సైలు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనంపై కేసు నమోదుచేసి ఆర్టీవో విభాగానికి అప్పగించారు.వనపర్తి పోలీసులు ప్రజలకుపాఠశాల విద్యార్థులను తరలించే ప్రతి డ్రైవర్, వాహన యజమాని తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలి. ఆటోలు లేదా ఇతర వాహనాల్లో సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య. పిల్లల భవిష్యత్తు వారి తల్లిదండ్రులకే కాదు%ూ% సమాజానికీ అమూల్యం. అందుకే తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు తమ పిల్లలు ఎక్కడి వాహనాల్లో వెళ్తున్నారు, ఎలా తీసుకెళ్తున్నారు అన్న విషయంపై అప్రమత్తంగా ఉండాలి. రవాణా నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తప్పవని విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పడేసే ఇటువంటి నిర్లక్ష్యంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని
వనపర్తి పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# 25న తెలంగాణ కేబినెట్

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడానికి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25న కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలు, బీసీలకు 42% కోటా విషయంలో చట్టపరమైన సవాళ్లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి వంటి కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర సెక్రటేరియట్‌లో జరగనుంది. ఈ నెల 26న గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకు మొదటి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం, సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ పరిమితిని పాటించేందుకు, డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. ఈ నివేదిక పంచాయతీలు, వార్డుల వారీగా %ాజ% (సుమారు 15-16%), %ూ% (6-10%) మరియు %దీజ% (ప్రస్తుత 27% వరకు)లకు సిఫార్సులు చేస్తూ మొత్తం 50% మించకుండా ఉండేలా తెలంగాణ ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదికసమర్పించింది. ఈసీ డిసెంబర్ 20లోపు 3 విడతల్లో 12,733 గ్రామ పంచాయతీలు , 1,12,288 వార్డుల్లో పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధమైంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కాలం నుంచి ఆలస్యం



అవుతున్నాయి. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలకు 42% రిజర్వేషన్‌ను ప్రధాన హామీగా చేసింది. ఈ హామీని అమలు చేయడానికి ఆగస్టులో అసెంబ్లీలో 'తెలంగాణ మున్సిపాలిటీస్ (తృతీయ సవరణ) బిల్ 2025, 'తెలంగాణ పంచాయతీ రాజ్ (తృతీయ సవరణ) బిల్ 2025'లను పాస్ చేసింది. ఇవి 50% మొత్తం కోటా పరిమితిని తొలగించి బీసీలకు 42% కోటా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు సహా అమలు చేయాలని ప్రతిపాదించాయి. అయితే, ఈ బిల్లులు గవర్నర్ పెండింగ్లో పెట్టారు. రాష్ట్రపతికి పంపారు. అనుమతి ఆలస్యంతో, ప్రభుత్వం %+ూ% మి. నో. 9 జారీ చేసి 42% కోటాను అమలు చేసింది. తెలంగాణ హైకోర్టు ఈ %+ూ%పై స్టే ఆదేశాలు జారీ చేసింది. ఇది 50% మొత్తం కోటా పరిమితిని మేల్కొల్పింది. ఫలితంగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (%ాజుజ%) గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆపేసింది. ఇది 14 %పీూజ% పోస్టులు, 27 గ్రామ పంచాయతీలు, 246 వార్డుల్లో ఎన్నికలు ఆగిపోయాయి.సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింకేబినెట్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై డీఐబీ కుంభకోణం, ఇతర కేసుల్లో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసా కేంద్రాలు, గిగ్ వర్కర్స్ బిల్‌లో సవరణలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభం వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి.

## ఏసీ రిపేరు షాపులో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**హస్తినాపురంలోని ఓ ఏసీ రిపేరు షాప్ లో అగ్ని ప్రమాదం జరిగింది. హస్తినాపురం ఈస్ట్ ఫేస్ 2 కాలనీలో ఓ షెటర్లో ఏసీ రిపేరు చేస్తుంటారు. అయితే అందులో ఉన్న సిలిండర్లు పేలి అందులో నుండి బయటికి పొగరావడంతో కాలనీవాసులు ఆందోళన గురయ్యారు .. షాపు క్లోజ్ ఉండడంతో ఏం జరిగిందో తెలియక స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు ..వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది అక్కడికిచేరుకొని రెండు ఫైర్ ఇంజన్ల మంటలు ఆర్పి వేశారు. ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.. ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది

## తెలంగాణ విద్యార్థులను అభినందిచిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**:4వ ఈఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. అయన వారిని కి అభినందించారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా తెలంగాణ యువత 230 పతకాలను సాధించడం మనకు గర్వకారణమని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 23 న జరిగే మాలల రణభేరిని విజయవంతం చెయ్యండి

**హైదరాబాద్ పెన్ పవర్:**మాలలకు జరిగిన అన్యాయం పైన రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానంతో మాలలతో పాటు 25 కులాలకు తీవ్ర అన్యాయం చేసిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మాలలకు జరిగిన అన్యాయంపై ఈనెల 23న ఆదివారం సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్లో మాలల రణభేరి మహాసభను మాల మహానాడు ఆధ్వర్యంలో మహాసభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఉన్న మాలలు అంతా తరలివచ్చి మాలల భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా విద్య, ఉద్యోగాల్లో ప్రమోషన్ల కోసం ఉద్యమించాలని అన్నారు.ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాల సోదర సోదరీమణులు అందరు భారీ ఎత్తున తరలిరావాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు బూర్గుల వెంకటేశ్వర్లు, రంజిత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన సీఎం రేవంత్, గవర్నర్

**హైదరాబాద్ పెన్ పవర్:**:హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్రపతితి ద్రౌపదీ ముర్ముకు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## లిక్కర్ నిందితులకు 5వరకు రిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**పీ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసుకు సంబంధించి నిందితుల రిమాండ్ గడువు శుక్రవారంతో ముగియడంతో, అధికారులు వారిని కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం, డిఫాల్ట్ బెయిల్ పొందిన వారిని మినహాయించి మిగతా నిందితులందరికీ డిసెంబర్ 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు, ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల రిమాండ్ ముగియడంతో తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ నెలకొనగా, న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించడంతో వారు తిరిగి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున రిమాండ్ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరినట్లు తెలుస్తోంది.

## చంద్రబాబుకు జగన్ లేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి 9 పేజీల బహిరంగ లేఖ రాశారు. కృష్ణా నది జల వాటాల పునఃపంపిణీపై కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ -2 %) ముందు రాబోయే విచారణల్లో ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 63 టీఎంసీ డిపెండబుల్ నీటిని తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరుగుతుందని జగన్ హెచ్చరించారు. ఉమ్మడి ఏపీకి నికరంగా 512 టీఎంసీ కేటాయించింది. ఇప్పుడు ఒక్క టీఎంసీ కూడా తగ్గితే దానికి టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. అల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు విషయంలో చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే కర్ణాటకకు అనుమతి దక్కిందని జగన్ ఆరోపించారు. 1996లో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉండగా, అల్మట్టి ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు మొదలయ్యాయి. అప్పటి వ్యతిరేకత, రైతు ఉద్యమాలను పట్టించుకోలేదని, దాంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీ హక్కులను తెలంగాణకు వదులుకున్నట్టు వ్యవహరించిందని జగన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబే సీఎం అయిన సమయంలో ఏపీ కీలక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ ఎప్పట్నుంచో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. టీడీపీ-జనసేన-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్ర హక్కులను కాపాడేందుకు పూర్తి నిబద్ధతతో పోరాడాలని జగన్ కోరారు. క్విడ్-2 ట్రిబ్యునల్ ముందు ఏపీ తుది వాదనలు బలంగా సమర్పించి, పునఃకేటాయింపును అడ్డుకోవాలన్నారు. తెలంగాణ ప్రధాన డిమాండ్: 811 టీఎంసీలో 70 శాతం వాటా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 811 టీఎంసీ వాటాల్లో తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో 299 టీఎంసీలు తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీ లు కేటాయించారు. ఇది క్యాచ్‌మెంట్ ఏరియా (68%), పాపులేషన్ (41%) మరియు ఇతర పారామీటర్ల ఆధారంగా ఉంది. తెలంగాణలో కృష్ణా బేసిన్‌లో కేవలం 15% కల్వబుల్ ల్యాండ్‌కు మాత్రమే అసూర్డ్ ఇరిగేషన్ లభిస్తోంది, ఆంధ్రప్రదేశ్‌లో 95% శాతానికి లభిస్తోందని తెలంగాణ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ 323 టీఎంసీ ను బేసిన్ బయట పోలవరం, పట్టిసీమ కు డైవర్ట్ చేస్తోందని.. తె . ఇది అన్యాయమని, % సూత్రాల ప్రకారం బేసిన్ లోపల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని వాదిస్తోంది. ఏపీ 66:34 రేషియోను మెయింటైన్ చేయాలని, 50:50 అమలు అయితే 105 టీఎంసీకోల్పోతామని వ్యతిరేకిస్తోంది.

# నన్ను అరెస్ట్ చేసే ధైర్యం ఉందా

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఫార్ములా ఈ రేసు కేసులో తనను అరెస్టు చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని కామెంట్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి నడుపుతున్న జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. వాళ్లు ఎవరిపైనైనా కేసులు పెడతారని అసత్య ఆరోపణలు చేస్తారని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఉపఎన్నికలు వస్తాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో చాలా విషయాలు ప్రస్తావించారు. ఫార్ములా ఈ రేసుకేసులో ఏం లేదని రేవంత్ రెడ్డితోపాటు అందరికీ తెలుసని అన్నారు. అందుకే ఆ కేసులో తనను అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయరని అన్నారు. ఈ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకొని వెళ్తుందని అన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని అందుకే లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని అన్నారు. మీడియా సమక్షంలోనే తనకు, రేవంత్ రెడ్డికి లైడిటెక్టర్ పరీక్షలు చేయాలని ఛాలెంజ్ చేశారు. ఇదే విషయంలో తాను ఎన్నిసార్లు సవాల్ చేసినా రేవంత్ రెడ్డి స్పందించలేదని అన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న వాళ్లపై కచ్చితంగా అనర్హత వేటు పడుతుందని అన్నారు కేటీఆర్. ఈ విషయం తెలిసే ఇప్పుడు రాజీనామాలు అంటు కొత్త డ్రామాకు తెర తీస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై వేటు తప్పదని అన్నారు. ఇక్కడ కడియం శ్రీహరిని రక్షించేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించాలనే ప్లాన్ చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నించిన ఆ పది స్థానాలకు ఉపఎన్నికలు రావడం ఖాయమన్నారు. ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని ఆ తర్వాత పది స్థానాలకు ఉపఎన్నికలు వస్తాయని తెలిపారు. అంతకు ముందు మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర రాజధానిలోని పారిశ్రామిక భూముల రేగులరైజేషన్ పేరుతో ఐదు లక్షల కోట్ల రూపాయల స్కామ్‌కు రేవంత్ రెడ్డి తెరలేపారని ధ్వజమెత్తారు. "ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం. పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ పేరుతో కొత్త పాలసీ అంటూ భారీ కుంభకోణానికి రేవంత్ తెర లేపారు. దేశంలో చరిత్రలో అతిపెద్ద ఐదు లక్షల కోట్ల రూపాయల భూములకు కుంభకోణం కాంగ్రెస్ పాల్పడుతోంది. హైదరాబాద్ నగరంలో ఉన్న 9,292 ఎకరాల భూమిపై రేవంత్ కన్నేశారు. కేవలం 30 శాతం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని ఈ పాలసీ ద్వారా కుంభకోణం చేయబోతున్నారు. గతంలో మా ప్రభుత్వం కనీసం 100% నుంచి అత్యధికంగా 200% ఎస్ఆర్ఓ రేట్లు చెల్లించాలని నిర్దేశిస్తే కాంగ్రెస్ కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది అంటూ కొత్త పాలసీ తెచ్చింది. క్యాబినెట్ మీటింగ్‌లో ఈ భారీ స్కామ్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈ భూములకు సంబంధించి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, అనుచరులు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారు. అందుకే ఆగమేఘాల మీద కేవలం ఏడు రోజుల్లో దరఖాస్తు, ఏడు రోజుల్లో ఆమోదం, 45 రోజుల్లో రెగ్యులరైజేషన్ అంటూ హడావిడి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన హైదరాబాద్ పారిశ్రామిక భూముల ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ అనేది కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌కు ఏటీఎంగా మారింది." అని అన్నారు. ఈ భూములు తీసుకున్న వారికి చిక్కులు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. "ఈ భూములు కొనుగోలు చేసిన, రెగ్యులరైజ్ చేసుకున్న పారిశ్రామికవేత్తలకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ప్రజల ఆస్తిని అప్పనంగా కొట్టేస్తామంటే కుదరదు. ఈ అంశంలో బిఆర్ఎస్ పార్టీ అవసరమైతే న్యాయపోరాటం చేస్తుంది. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ లావాదేవీలన్నింటిపైన పూర్తి విచారణ ఉంటుంది, బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. కేవలం రేవంత్ రెడ్డి అవినీతి కోసం ఈ పాలసీలో భాగస్వాములై భవిష్యత్తులో ఇబ్బందులు పడవద్దు. పరిశ్రమలు తీసుకువచ్చేందుకు రూపొందించిన టి.ఎస్ఐపాస్ విధానాన్ని పారిశ్రామిక భూములు అమ్మేందుకు కాంగ్రెస్ వాడుతోంది." అని వార్నింగ్ ఇచ్చారు.

# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బిగ్ షాక్ -

**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్‌లో ఫేమస్ స్టూడియోస్ అయిన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు %+నవీజ% షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజు పేరుతో భారీగా పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు రెండు స్టూడియోలకు కూడా నోటీసులు ఇచ్చారు. స్టూడియోలు చూపించిన విస్తీర్ణం కంటే నిజానికి చాలా పెద్దవిగా ఉన్నట్లు గుర్తించారు. వ్యాపార విస్తీర్ణాన్ని కావాలనే తక్కువగా చూపిస్తూ ఏళ్లుగా తక్కువ ఫీజులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. స్టూడియోలు ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా చూపిస్తూ ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువగా చెల్లిస్తున్నారంటూ బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి అన్నపూర్ణ స్టూడియోస్ రూ.11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తోంది. లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బిజినెస్ చేస్తూ కేవలం 8,100 చదరపు అడుగులే చూపిస్తున్నారు. అలాగే, రామానాయుడు స్టూడియో రూ.2.73 లక్షలు చెల్లించాల్సి ఉండగా... కేవలం రూ.7,600 మాత్రమే చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. 68,000 చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 1900 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ ప్లే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, స్టూడియోస్ చాలా పెద్దవిగా ఉండడంతో పే చేయాల్సిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులో భారీ తేడా ఉన్నట్లు స్పష్టంగా కనిపించింది. దీనిపై సీరియస్ అయిన %+నవీజ% సర్కిల్ - 18 అధికారులు పూర్తి ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అలాగే, పూర్తి వివరణతో పాటు అసలైన విస్తీర్ణం ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటు లో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

## పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కె.సి.ఆర్ .




**హైదరాబాద్ పెన్ పవర్:**ముందు చూపుతో ఉత్పత్తులు,జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనాయి.హామీలు అమలు చేయలేని సి.ఎం.కు ఓట్లు అడిగే నైతికత లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి రెవెల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు నాగపూర్ గ్రామములో జరిగింది.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళు ,,ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని కొనియాడారు ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళు ,కరెంట్ అందక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశములో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు బీమా అందించిన గొప్ప నాయకుడు కే.సి. ఆర్ అని 1000గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి. సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలి అని జిల్లా కలెక్టరేట్ లు అందుబాటులోకి తెచ్చారని అన్నారు.

పాలమూరు రంగారెడ్డినీ పాడవు పెట్టింది కాంగ్రెస్.

32వేల కోట్లు ఖర్చు పెట్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ గారు 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రెవెల్లి,ఎద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు.

పంచాయతీ ఎనికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు.

నాయకులు కష్టపడి పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ జెడ్.పి.టి.సి.భీమన్న,మాజీ ఎం.పి.పి సేనాపతి,మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు తిరుమలలో ఘన సత్కారం..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము శుక్రవారం శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఈవో అనిల్ కుమార్ సింగల్ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి సాధారణంగా ఆహ్వానించి అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తి కపాల్ స్వాగతం పలికారు. ధ్వజ స్తంభానికి నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేద శీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు శ్రీ వెంకటేశ్వర స్వామి సతీ సమేతంగా ఉన్న చిత్రపటాన్ని అందజేశారు. అలాగే టీటీడీ 2026 క్యాలెండర్ డైరీలను రాష్ట్రపతికి అందజేశారు. ఆలయ అధికారులు వేద పండితులు సాంప్రదాయ దుస్సుల్లో రాష్ట్రపతికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వేద పండితులు భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్పీ సుబ్బరాయుడు ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

# 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందిఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే

అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్ధ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# తెలంగాణలో ఆర్కే పాలన...

హైదరాబాద్, నవంబర్ 21

మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ అనుమతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్నికలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. . రాష్ట్రంలో ఆర్కే అంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ పాలన కొనసాగుతోందన్నారు. వినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పించని కబోధులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చెతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా... ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్ కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు చనిపోయాక మాత్రం



బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి?. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు? ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా? అని ప్రస్నించారు. బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నం. ఆర్ధిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం... మరి మీ లక్ష్యం ఏమిటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.? ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి...తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్ధాంతమని ప్రశ్నించారు.